ఓంశ్రీసాయిరాం

మంచితనమునందు మానవత్వమునందు
నీతియందు నిండునిజమునందు
ఆచరించి చూపు ఆదర్శములనెల్ల
అతడె యూతు యువతి ఆమె కాదె
అట్టివారె మీకు బెష్టు ఫ్రెండ్సు
అట్టివారె నాకు బెష్టు ఫ్రెండ్సు.

ప్రేమస్వరూపులారా!

మంచితనమునందు మానవత్వమునందు, ఏమిటి మంచితనము? good behaviour, good manners, good discipline. మానవత్వమునందు సత్య ధర్మ శాంతి ప్రేమ అహింసలు, ఈ ఐదూ పంచప్రాణములు. మానవుని ప్రయాణము అతి సూక్ష్మమైనది. అతని గమ్యముకూడా అత్యంత సమీపమైనది. ఇట్టి సమీపమైన ప్రయాణమును మానవుడు గమ్యముచేరటానికి అనేక జన్మలు, సంవత్సరముల కాలము తీసుకుంటున్నాడు. ఎందుకింత కాలం? ఎందుకీ శ్రమలు? చాలా సమీపమైన ప్రయాణమిది. from I to We ఇదే ప్రయాణము. నేను అనే స్థానమునుండి మనము అనే స్థానము చేరటమే మానవుని జన్మము, గమ్యము.

ఈనాటి యువతీయువకులు యావత్ప్రపంచమందున్న విషయములన్నీ కూడను తెలుసుకొనుటకు ప్రయత్నిస్తున్నారు. కాని, ఒక్క ప్రధాన సత్యమును గుర్తించుకోలేక పోతున్నారు. యావత్ప్రపంచమునందుగల సమస్త విషయములు గుర్తించినంత మాత్రమున మనకు వచ్చే ఫలితము యేమాత్రమూ లేదు. ఎన్ని శక్తులు సాధించినప్పటికీ ప్రయోజనం లేదు. లోకములో వేలాదిమంది మేధావులున్నారు. లోకములో అనేకమంది పండితులుంటున్నారు. విద్యావంతులుంటున్నారు. గొప్ప తెలివితోటలు గలవారు ఉన్నారు. ఉండి ప్రయోజనము ఏమిటి? మొట్టమొదట తనను తాను తెలుసుకోవాలి. తనను తాను తెలుసుకొనక అన్నీ తెలుసుకొని ప్రయోజనము ఏమిటి? ఇవన్నీ నిరుపయోగమైన పనులే. నిరుపయోగమైన విద్యలే. కనుక, మానవుడు తెలుసుకోవలసినది, తన తత్త్వాన్ని తాను గుర్తించుకోవటానికి ప్రయత్నించాలి. మానవుడు ధనమును కోల్పోతున్నాడు. కాని, దీనిని శ్రమపడి తిరిగి సంపాయించుకోవచ్చు. అనేకమంది మిత్రులను కోల్పోతున్నాడు. మరల స్నేహితులను సంపాదించుకోవచ్చు. ఏది పోయినా మనం తిరిగి సంపాదించుకోవచ్చుగాని మానవతా విలువలే పోయిన తిరిగి మనము సంపాయించుకోలేము. ఈనాటి మానవుడు అన్నింటినీ సాధించాడుగానీ ఈ మానవతా విలువలను మాత్రం పోగొట్టుకుంటున్నాడు. ఒక్కొక్కటి ఒక్కొక్క ప్రాణం వంటిది. మానవుని నుండి సత్యము పోయిన సత్యము పోయిన ప్రాణి అవుతాడు. ధర్మమే ఆచరించకుండిన తాను రెండవ ప్రాణము పోగొట్టుకున్నవాడౌతాడు. రెండేమిటి, మూడేమిటి, ఐదు ప్రాణములు పోగొట్టుకున్నాడు ఈనాటి మానవుడు. ఈనాటి మానవుడు ప్రపంచములో కేవలం కృత్రిమ జీవితాన్ని గడుపుతున్నాడు. సహజ జీవితాన్ని గడపటం లేదు. సహజ గుణములు తనయందు లేవు. కేవలం డ్రామాలో వేషము వేసినట్లుగా మానవ వేషము వేసి జీవితాన్ని శవము మాదిరి ఉపయోగపెట్టుకుంటున్నాడు. ప్రతి మానవునికి దైవము చాలా ప్రధానము. who is god? where is god? అని ప్రశ్న వేసుకుంటే truth is god, love is god. ఈ సత్యము భారతీయుల సత్యము, అమెరికన్ల సత్యము, జపాన్ సత్యము, పాకిస్థాన్ సత్యము అనే భేదము లేదు. ప్రపంచమునకంతా ఒకే సత్యము, అదే దైవము. దేశ భాషలు, ప్రవర్తనలు, సిద్ధాంతములు వేరువేరు కావచ్చుగానీ సత్యము ఒక్కటే. సత్యం నాస్తి ప్రియోధర్మః. ప్రియమైన సత్యాన్ని మనం పోగొట్టుకుంటున్నాం. ప్రేమ మానవునికి ప్రాణసమానం. ప్రేమయే దైవం, ప్రేమలో జీవించు. ఆ ప్రేమనే ఈనాడు మనం కోల్పోయినాము. కృత్రిమమైన ప్రేమను నటిస్తున్నాము. ఈ ప్రేమ అట్టిది కాదు. heart to heart, love to love. not body to body. body is like a water bubble. mind is like a monkey. do not follow the mind, do not follow the body- follow the conscience. ఆ హృదయస్థానమును అభివృద్ధిపరచుకున్నప్పుడే సత్యము మనకు గోచరిస్తుంది.

యువతీయువకులారా!

మీ జీవితము చాలా దీర్ఘప్రయాణము చేయవలసినది. ఇలాంటి train less luggage more comfort, make trvel a pleasure. కోరికలే లగేజిగా ఉంటున్నాయి. వీటిని క్రమక్రమేణా తగ్గించుకోండి. ఎంతకాలం కోరికలు? ఈ కోరికల వల్ల మనకు కలిగే ఫలితం ఏమిటి? ఏమీ కలగటం లేదు. మానవత్వములోనున్న నిజమైన సత్యాన్ని మీరు గుర్తించ లేకపోతున్నారు. ఏ దేశములో పుట్టినవారైనా ఆ దేశముయొక్క బిడ్డలే. మన దేహం దేనికోసం వచ్చింది? కేవలం తినటంకోసం, త్రాగటంకోసం, నిద్రించటంకోసం, సుఖించటంకోసమా వచ్చింది. కాదుకాదు. the best way to love god is to love all and serve all. మనం అందరినీ ప్రేమించాలి. అందరినీ సేవించాలి. సేవయే మన ప్రధాన కర్తవ్యము. తోటి మానవులను సేవించి, తోటి మానవులను ఆనందపరచి తోటిమానవులను సుఖపెట్టటమే మన కర్తవ్యము. కనుక, మొట్టమొదట సర్వీసుతో ప్రారంభించాలి. ఈ సర్వీసులో మనం ప్రయాణమైనప్పుడే మానవత్వము సార్థకమవుతుంది. highest form of sadhana is to transform love into service. ఈ సర్వీసు దేనివల్ల కలుగుతుంది? భక్తివల్ల కలుగుతుంది. అదే నిజమైన భక్తి. ఈ సర్వీసులో వుండిన మహాత్మ్యము మరొకచోట లేదు. ఒక పిల్లవాడు చెప్పాడు, 'రోగములు దేహానికి వస్తుంటాయి. అనేకవిధములైన రోగములు వస్తుంటాయి. కాని, డాక్టర్సు దాని నివారణకు తగిన ప్రయత్నంచేస్తారు. కేవలం డాక్టర్సు వల్లేకాదు దైవానుగ్రహం ఉండాలి. దైవానుగ్రహము లేక ఎంతమంది రాజులు దేహాన్ని కోల్పోయారు! మనం దేహాన్ని కాపాడుకోవటం గొప్పకాదు. మంచినీతిని కాపాడుకోవాలి, నిజాయితీని కాపాడుకోవాలి. సత్యజీవితాన్ని అభివృద్ధి పరచుకోవాలి. ప్రేమతత్త్వాన్ని అభివృద్ధిచేసుకోవాలి. ఈనాటి యువకులందు ప్రేమ ఉంటున్నాది. ఎట్టి ప్రేమ? కృత్రిమమైన ప్రేమ. హాలో! హాలో! లోపలంతా హాలో. ఈవిధమైన జీవితాలు ఎంతకాలం గడిపిన ఇవి పిక్చర్ జీవితాలుగా తయారౌతున్నాయి. నడుము వంచి పనిచేసి సేవలలో పాల్గొనాలి. ఈవిధమైన సేవయందే మానవత్వాన్ని దైవత్వంగా రూపొందింపచేసుకొని ఈ మానవత్వాన్ని దైవత్వంగా మార్చుకోవచ్చు. అసలు మానవత్వమంటే ఏమిటో అర్థంకావటం లేదు. అలాంటిది దివ్యత్వము ఏరీతిగా గుర్తించగలదు? మొట్టమొదట నీ మానవత్వాన్ని నీవు గుర్తించుకో. మానవత్వము చాలా సార్థకమైనది. మానవత్వము దివ్యత్వముతో కూడినది. ఈ దివ్యత్వమే దైవత్వముగా రూపొందేటువంటిది. మానవత్వము వేరు దైవత్వము వేరుకాదు. అంతా ఒక్కటే. ఏకం సత్ విప్రాః బహుదా వదన్తి. కనుక, ఈ మానవత్వాన్ని మనం గుర్తించుకున్నప్పుడు సులభంగా మన జీవితాన్ని సార్థకం గావించుకోవచ్చు. మానవునియందున్న దివ్యమైన తత్త్వము ఏ పదార్థమునందుగాని, ఏ శక్తియందుగాని కానరాదు. ప్రపంచమంతయు కేవలం పెద్ద అయస్కాంతశక్తి. ఆ ప్రకృతినుండి ఆవిర్భవించిన ప్రతి పదార్థము అయస్కాంతశక్తే. మానవుని తలనుండి పాదము వరకు దివ్యమైన శక్తియే ప్రసరిస్తున్నది. కాని, ఇట్టి సత్యాన్ని మానవుడు గుర్తించుకొన లేక జపములు, తపములు, యోగములు ఈ పిచ్చిపిచ్చి మార్గములలో ప్రవేశించి తన దివ్యత్వాన్ని భంగపరచు కుంటున్నాడు.

ప్రేమస్వరూపులరా!

ప్రేమ చాలా ప్రధానమైనది. ప్రేమ లేక ఏ సాధనలు చేసినా ప్రయోజనం లేదు. ప్రేమతో నీవు ఏమైనా చెప్పు, అది సత్యమే అవుతుంది. ప్రేమతో ఏ పని అయినా చేయి, అది ధర్మమవుతుంది. కనుక, సత్యధర్మములు ప్రత్యేకంగా మనయందు లేవు. ప్రేమయందే లీనమై ఉంటున్నవి. కనుక, మనం మొట్టమొదట ప్రేమత్తత్వాన్ని పెంచుకోవాలి. ద్వేషము, అసూయ, డంబము యివన్నీ పశులక్షణములు. మానవుడు భుజించే ఆహారము చేతనే కామ, క్రోధ, లోభ, మద, మాత్సర్యములు ఏర్పడిపోతున్నాయి. ఈ ఆరు దుర్గుణములు కేవలం మానవుడు కల్పించుకున్నవే. ఈ చెడ్డ గుణములు ప్రవేశించి మానవత్వాన్ని కోల్పోయి దివ్యమైన తత్త్వాన్ని విస్మరిస్తున్నాడు. కనుక, ప్రతి మానవుడు దివ్యమైన గుణమలు పెంచుకోవాలి. భగవంతుడు ప్రసాదించిన మతి, గతి, స్థితి, సంపత్తి ఈ నాలుగు గుణములు మనం అభివృద్ధిపరచుకోవాలి. సంపద అంటే ప్రాకృతమైన ధనం కాదు. ఇంద్రియశక్తియొక్క సంపద నిజమైన సంపద. ఈ శక్తిని మనం గట్టిగా పోషించుకోవాలి. ఇంద్రియశక్తిని కోల్పోయిన తరువాత మనం సర్వమును కోల్పోయిన వారమౌతాము.

ప్రేమస్వరూపులారా!

మొట్టమొదట మీ దివ్యతత్త్వాన్ని మీరు గుర్తించండి. నేను ఎవరు అనే సత్యాన్ని గుర్తించాలి. తనను తాను గుర్తించుకున్నవాడు సర్వమును గుర్తించుకొనగలడు. అందరు కొత్త పిల్లలు. చిన్న చిన్న విషయాలతో మీరు గుర్తించుకొనవచ్చును. ఇది ఏమిటి? నా బట్ట, నా తట్ట, ఇది నా దేహము... కాని నేను ఎవరు? నా దేహము, నా బుద్ధి, నా మనస్సు, నా చిత్తము... ఈ నేను ఎవరు? నా దేహము అనుకుంటే దేహము వేరు, నీవు వేరు. నీవు ఎవరు? ఈ సత్యాన్ని మనం గుర్తించాలి. దేహము, మనస్సు ఇవన్నీ పనిముట్లు. పనిముట్లు పట్టుకొని పనిముట్లే నేనని బ్రమించటం ఎంత వెఱ్ఱితనము! కనుక, ఈ దేహము, బుద్ధి, చిత్తము, అంతఃకరణ అన్నీ పనిముట్లే. you are the master. maser the mind, be a mastermind. నీవు మాష్టరుగా వుండాలి. నీవు దేహానికి, బుద్ధికి, మనస్సుకు బానిస కాకూడదు. ఈనాటి మానవుడు దేహానికి, బుద్ధికి, మనస్సుకు బానిస కావటంచేత సర్వమునకు బానిస అయిపోయినాడు. దేహము మన స్వాధీనములో పెట్టుకోవాలిగానీ, మనస్సును మన స్వాధీనములో పెట్టుకోవాలిగానీ దాని స్వాధీనములో మనం ఉండకూడదు. అంతా దైవకార్యంగా చేయాలి. సత్యమార్గములో ప్రవేశించాలి. ధర్మమైన రూపాన్ని ధరించాలి. శాంతిహృదయాన్ని పొందాలి. అహింసలో ప్రవేశించాలి. ప్రతి ఒక్కటీ తన నుండి ఆవిర్భవించినవే. reflection of the innerbeing. హింస బయట లేదు, నీయందే ఉంటున్నది. చెడ్డ బయట లేదు, నీయందే ఉంటున్నది. నీ చెడ్డ నీవు అభివృద్ధి చేసుకుంటున్నావు. మొట్టమొదట నీ చెడ్డను నీవు నిర్మూలము చేసుకో. నీకు ఎక్కడ చూచినా మంచే కనిపిస్తుంది. వీడు చెడ్డవాడు, వీడు మంచివాడు అని నిర్ణయించుకునే అధికారము నీకు లేదు. ఆ మంచిచెడ్డలు నీకు నీవేగానీ యితరులవి కావు. కనుక, మొట్టమొదట చెడ్డ వచ్చినప్పుడు, ఇది నా చెడ్డయే అని నిర్మూలం చేసుకో. మంచి చూచినప్పుడు ఇది నా మంచి. నీవు ఎలాంటి కలర్ గ్లాసెస్ వేసుకుంటే అలాంటి కలర్‌గా కనిపిస్తుంది. అది జగత్తుయొక్క దోషమా? కాదు. నీవు వేసుకున్న గ్లాసెస్ యొక్క దోషము. భగవంతునియొక్క తత్త్వము హృదయమునుండి వచ్చినటువంటిదే. మానవుని ప్రతి సంకల్పము హృదయమునుండి ఆవిర్భవించినదే. కాబట్టి, హృదయము భగవంతుని స్థానము. అక్కడనుండి అన్నీ పవిత్రమైనవే రావాలి. మన నడతలన్నీ పవిత్రమైన నడతలుగా ఉండాలి. కాని, ఈనాటి యువకులుయొక్క నడతలు చాలా వికారమైనవిగా కనిపిస్తున్నాయి. ఈ నడత యువతకు సరియైన కీర్తి తేదు. మంచితనము ఉన్నప్పుడే యువకునకు గుర్తింపు వస్తుంది. యువకుడు అనుకొని యిష్టానుసారము సంచరిస్తే యువకుడు కాదు. మానవతా హృదయము కాదు. కేవలం పశుహృదయంగా ఉంటుంది. ఇష్టము వచ్చినట్లు ప్రవర్తించేది కుక్కగాని మనిషి కాదు. కాబట్టి, మనిషి అనుకున్నప్పుడు మనిషికి తగిన ప్రవర్తన చూపించు. కామ క్రోధ లోభ మోహములన్నీ పశుగుణములు. మానవతా గుణములు కావు. ఒక క్షణములో నీకు కోపము వస్తుంది. కొంత సమయము తీసుకో. i am not dog, i am man అనుకో. haste makes waste, waste makes worry so do'nt be in a hurry. తొందర పడకూడదు మనం. పిచ్చి భావాలు వచ్చినప్పుడు 'నేను మంకీని కాను, మనిషిని' అని చింతించు. ఆ రకంగా చింతించుతే మంకీభావాలు పోతాయి. మానవునియందు ఆవిర్భవించే ప్రతి రోగమునకు తనయందే ఉంటున్నవి దివ్య ఔషధములు. ఈ దుర్గుణములకు తగిన మందులు నీయందే ఉంటున్నవి. సద్గుణములు అభివృద్ధి పరచుకుంటే దుర్గుణములు పోతాయి. దుర్గుణముల రోగానికి ఏమాత్రమూ బానిస కావు. ఈనాడు ప్రపంచమంతయు దుర్గుణములు, దురాలోచనలు, దుర్భావములు యిలాంటి వాటితోనే బాధపడుతున్నాది.

దివ్యాత్మస్వరూపులారా!

ఈనాడు ఈ దుర్గుణములను, అశాంతిని మనం రూపుమాపాలంటే యువతీయువకులే సమర్థులు. గుణవంతులైన యువతీయువకులను అభివృద్ధిచేసుకుంటే జగత్తులోని సర్వచింతలూ నిర్మూలమైపోతాయి. ఈనాడు మానవుడు పవిత్రమైన గుణములు పెంచుకోటానికి ప్రయత్నించాలి. కోరికలు తగ్గించుకోవాలి. మానవ జీవితమును తగినంత లిమిట్ లోపల మనం జీవించాలి. ఈనాడు మానవుని సర్వ దుఃఖములకు కోరికలే మూలకారణము. అందులో యువకులందు మరింత కోరికలు ప్రారంభమవుతున్నాయి. ఈ కోరికలు చాలా వరకు తగ్గించుకోవాలి. నీవు ఒక విద్యార్థిగా ఉన్నావు. విద్యను అభ్యసించు. చక్కగా మంచి మార్కులతో ప్యాసుకా. తరువాత ఉద్యోగములో ప్రవేశించు. తల్లిదండ్రులను గౌరవించు. వారిని సేవించు. పెద్దలను సేవించు. దేశానికి తగిన సేవ చేయి. సమాజములో జీవితాన్ని అభివృద్ధి పరచుకో. సమాజములో మంచి పేరు తెచ్చుకోవాలి. అప్పుడే నీ చదువుకు

తగిన ఫలితము వస్తుంది.

ఒకానొక సమయంలో నేను విద్యావంతుడనని గర్వించవచ్చు. నీ విద్య ప్రయోజనం ఏమిటి? నీవు చదివిన చదువు సమాజమునుండే తీసుకున్నావు. సమాజమునుండి తీసుకున్న చదువు సమాజమునకే అర్పితం చేయాలి. సమాజమునుండి సంపాదించుకున్న సద్గుణములు, విద్యలు నీవు సమాజమునకే అర్పితం చేయకుంటే చదివి ప్రయోజనం లేదు. నీవు చదివిన చదువు సమాజమునకు ఉపయోగించాలి. అది నిజమైన విద్య. ఉద్యోగము చేసుకోటం, డబ్బు సంపాదించటం. ఈ డబ్బు ఏమిటి? మొరాలిటీ చాలా ముఖ్యము. మొరాలిటీ ఉన్నప్పుడే ఈ విద్యలన్నీ పనికి వస్తాయి. డబ్బు ఎంత వరకో అంత వరకే. money comes and goes, morality comes and grows. పెరిగే మొరాలిటీని మనం పెంచుకోవాలి.

విద్యార్థులారా! యువకులారా! యువతులారా!

మనం మొట్టమొదట సేవాకార్యక్రమములో ప్రవేశించాలి. ఎట్టి సేవలు చేయాలి? ఏదో అలంకారము కోసమని, పేరుప్రతిష్ఠలకోసమని మనం సేవలు చేయకూడదు. హృదయతృప్తికోసం నీవు సేవ చేయాలి. ఆ ఆనందము నీవు అనుభవించాలి. నీవు అనుభవించిన ఆనందము పదిమందికి పంచాలి. కాని, చాలామంది 'సేవలకు పోతున్నాం, గ్రామసేవలు చేస్తున్నాం' అనుకుంటారు. సేవలు చేయటానికి మీరు పోయే పూర్వమే మీ మనస్సులు సరిదిద్దుకోవాలి. విశాలమైన భావములు పెంచుకోవాలి. 'నేను, నేను' అనేదానితో జీవితమంతా గడచిపోతే యింక, 'మనము' అనేది ఎప్పుడు చేరేది? ప్రేమకు ప్రేమ యిచ్చిపుచ్చుకున్నప్పుడే 'మనము' అనేది సులభంగా ఏర్పడుతుంది. జగత్తంతా ఒక విశ్వకుటుంబముగా మనము విశ్వసించాలి. అలాంటి స్థితికి ఈనాడు మనం తెప్పించాలి. నాకు అదే కావలసినది. ఈ దేహం పుట్టినప్పటినుండి సేవ, సేవ. సేవలోపలనే జీవితాన్నంతా అర్పితము చేయాలి. ఇదియే నా సందేశము. నేను చేసి మీకు చూపిస్తున్నాను. నేను సర్వులను ప్రేమించి మిమ్మేమల్ని ప్రేమించమంటున్నాను. కాని, ఈ ప్రేమతత్త్వాన్ని యువకులు సరియైన రీతిగా అర్థంచేసుకోవటం లేదు. మీ భావాలు పురస్కరించుకొని ప్రేమను అపార్థంచేసుకుంటున్నారు. ఇది నా తప్పు తాదు, మీరు తప్పు. మీ తప్పుగా అర్థం చేసుకుంటున్నారు. అందువలన ఎడ్జస్ట్‌మెంటు లేక పోట్లాటలు జరుగుతుంటాయి. మొట్టమొదట దైవప్రేమను అర్థం చేసుకోవాలి.

ప్రేమస్వరూపులారా!

మీరు పుట్టిననుండి మీ వెంట జంట యింట కంట వచ్చింది ప్రేమ ఒక్కటే. ఏ బంధువులూ నీ వెంట రాలేదు. ఏ మిత్రులు నీ వెంట రాలేదు. నీ వెంట వచ్చింది ఒక్క ప్రేమ మాత్రమే. ఆ ప్రేమయే నిజమైన దైవము. అతనే నీ వెంట వచ్చాడు. ఆ ప్రేమచేతనే నీ జీవితము అంత్యముగావించుకో. పదిమందికి నీ ప్రేమను పంచు. ఈ ప్రేమచేతనే నీవు ఆనందమును అనుభవించు. ఈ జగత్తులో ఆనందము లేకుండాపోవటానికి కారణం ఏమిటి? ప్రేమ లేకుండాపోవటమే. ప్రేమ లేదు. ఏమిటి ఈ చూపించే ప్రేమంతా? ఇవంతా కృత్రిమమైన ప్రేమలే! దేనికీ పనికి రాదు. మనం బ్రతికినా చచ్చినా జగత్తులో నిల్చిపోయేది ప్రేమయే. అట్టి శాశ్వతమైన ప్రేమను పెంచుకోండి. శాశ్వతమైన సత్యాన్ని అనుభవించండి. అదియే ఋతం అన్నారు వేదమునందు. సత్యమనగా ఏమిటి? జరిగింది జరిగినట్లు చెప్పటం సత్యం కాదు. చూచినది చూచినట్లు చెప్పటం సత్యం కాదు. చేసింది చేసినట్లు చెప్పటం సత్యం కాదు. త్రికాలములందు శాశ్వతంగా నిల్చేది సత్యం. నీవు దినం డ్రస్సులు మార్చుకోవచ్చు. ఈనాడు ఒక రంగు వేసుకోవచ్చు, రేపు యింకో రంగు వేసుకోవచ్చు. ఈ డ్రస్సు రంగులు మారుతుంటాయి. కాని, దేహము ఒక్కటే కదా! కాబట్టి, ఈ డ్రస్సుకోసం మనం యేమాత్రం వెరవకూడదు. మనం దినం డ్రస్సులు మార్చినట్లుగా 'డెత్ ఈజ్ ది డ్రస్స్ ఆఫ్ లైఫ్'. మనం డ్రస్సులు మార్చినట్లు పోతుంటాయి యివంతా! పుట్టటానికి ఏది కారణమో చావటానికి కూడా అదే కారణం. వస్తుంది పోతుంది. కదలిపోయే మేఘము. ఏదీ శాశ్వతమైన మేఘము కాదు. ఉన్నంతవరకు ఈ దేహం పదిమందికి సేవచేసి చావాలి. ప్రాణంవిడిచే అంత్యము వరకు మనం సేవచేయాలి. జీవసేవలు చేయాలి. దేవసేవలు అవసరం లేదు. జీవుడే దేవుడు. కనుక, జీవసేవ చేస్తే దైవసేవ చేసినట్లే. మొట్టమొదట సేవ ప్రారంభించండి. మొట్టమొదట నడుం వంచి పనిచేయండి. ఇంద్రియాల్ని అరికట్టుకోండి. ఇంద్రియములు అరికట్టుకోకుండా సేవలు ఎన్నిచేసి ప్రయోజనం లేదు. కనుక, మొట్టమొదట ఇంద్రియాల్ని అరికట్టుకోవాలి. మానవుని సర్వవిధములా దుర్మార్గునిగా, రాక్షసునిగా చేసేది మన ఇంద్రియములే. ఇంద్రియములు ప్రేమమయంగా మార్చుకుంటే సర్వమూ ప్రేమమయంగానే ఉంటుంది. ఇప్పుడు యితమంది యిక్కడకు వచ్చారు. ఎవరిని

ఆహ్వానించాం? మన యిద్దరికీ ఉన్న ప్రేమయే ఆహ్వానం చేసింది. నీకు నాపైనా, నాకు నీపైనా ఉన్న ప్రేమయే మన సన్నిహితసంబంధబాంధవ్యమును పెంచింది. మన ప్రేమయే ఈ సన్నిహితసంబంధబాంధవ్యము కలిగించిందిగాని ఏవిధమైన ఆహ్వానము లేదు. ఈ ప్రేమ ఉన్నచోట ఏవిధమైన బాధలూ గుర్తించుటకు వీలులేదు. ఈనాడు ప్రేమ ఎంతవరకు పోతున్నది? కుటుంబము, బంధువులు అంతవరకే ప్రయాణమవుతున్నాది. ఏదేశము నందైనా మొట్టమొదట విద్యావంతులు తగిన గౌరవము నందించాలి. తల్లిదండ్రులు దానికి తగిన ప్రోత్సాహము చేకూర్చాలి. కాని, ఆదర్శము చూపించే తల్లిదండ్రులు ఈనాడు కానరారు. ఆదర్శము నిరూపించే గురువులు కూడా కానరారు. ఆదర్శమును నిరూపించే స్నేహితులు కూడా లేరు. కాబట్టి, పిల్లలలో దోషము లేకుండా వుండుటకు ఎట్లా వీలవుతుంది! మొట్టమొదట ఇంటిలో తల్లిదండ్రులు ప్రారంభము చేయాలి. స్కూలులో టీచర్సు ప్రారంభించాలి. స్నేహితులు చేరి సన్నిహిత సంబంధబాంధవ్యము పెంచాలి. సత్సంగము. మంచి కంపెనీతో చేరినప్పుడు మనం మంచివారమే అవుతాం. చెడ్డ కంపెనీతో చేరినప్పుడు మనం చెడ్డవారమే అవుతాము. నీవు ఎలాంటి కంపెనీతో చేరతావో అలాంటి వాడుగా తయారౌతావు. తెల్లవారి లేచినది మొదలుకొని రాత్రి పరుండినంత వరకు దుస్సంగమే. ఈవిధంగా వుంటే మనం దుష్టులు కాకుండా ఎలా ఉంటాం!

ప్రేమస్వరూపులారా!

మీరందరూ గుణవంతులే. చాలా మంచివారే. కాని, ఆ మంచితనాన్ని పెంచుకోవటానికి తగిన కృషిచేయండి. ఇక్కడ ఉండే ఈ మూడు దినములలో ఎంతైనా మంచితనం పెంచుకోవచ్చు. దుస్సంగము దూరముచేసి, దుష్ప్రవర్తన దూరంచేసి, దురాలోచనలు దూరంచేసి సద్భావాలు పెంచుకోండి. అది ఎలాంటిది? అందరూ నా సోదరులే. ఏ భేదభావములు పెట్టుకోకండి. మమైవాంశో జీవలోకే జీవభూతస్సనాతనః. 'అందరూ నా అంశమే' అన్నాడు భగవంతుడు. ఒకే సూర్యుడు అనేక రూపాలుగా కనిపిస్తుంటాడు. కనుక, ఈ రిఫ్లక్షన్స్‌కు, రియాక్షన్స్‌కు, రీసౌండ్స్‌కు మనం లొంగకూడదు. రియాలిటీని మనం సంపాయించుకోవాలి. ఇదే మనం కొల్పుకుంటున్నాం. మనం మాట్లాడేదంతా రీసౌండే. మనం చేసేదంతా రియాక్షనే. మనం చూచేదంతా రిఫ్లక్షనే. మనం రియాలిటీని చూడాలంటే మనలోని దివ్యత్వాన్ని మనం పెంచుకోవాలి. నీయందు ఒక్కటే ఒక్కటి ఉంటున్నాది. అదే దివ్యత్వం. అది కదిలేది కాదు, మెదిలేది కాదు. ఎప్పుడూ శాశ్వతంగానే ఉంటుంది. ఆత్మభావాన్ని మనం పెంచుకోవాలి. ఈ రూపనామములను మనం పెంచుకొని, పెంచుకొని మన రూపాన్ని కూడా పాడుచేసుకుంటున్నాం. రూపనామాల్ని త్యజించండి. దివ్యమైన భావాన్ని వరించండి. ఆ వరించిన భావాన్ని మీరు తరింపచేసుకోండి.

దివ్యాత్మస్వరూపులారా!

మానవత్వములోని దివ్యత్వాన్ని ఈ మూడు దినములలో మీరు చక్కగా గుర్తించండి. ప్రతి మానవునియందు ఉంటున్నాది. మీరు చూడటానికి ప్రయత్నించటం లేదు. భౌతికమైన ప్రపంచములో మీరు ప్రవేశిస్తున్నారు. ఇవన్నీ కదలిపోయే మేఘముల వంటివే. ఏదీ శాశ్వతమైనది కాదు. 'నిర్గుణం నిరంజనం సనాతనం నికేతనం నిత్య బుద్ధ ముక్త నిర్మలస్వరూపిణం. అటువంటి రియాలిటీని నీవు చూడు. ఈ ప్రాపంచికమైనది యేదీ రియాలిటీ కాదు. ఈ సత్యాన్ని మీరు హృదయంలో పెట్టుకోండి. కాని, మీ కర్తవ్యమును మీరు నిర్వర్తించండి. తల్లిదండ్రులను గౌరవించు. తల్లిదండ్రులను ప్రేమించు. తల్లిదండ్రులను సేవించు. పెద్దలకు సహాయము చేసి వారికి తగిన తోడ్పాటు చేయి. help ever, hurt never. ఈ రెండింటిని మీరు గుర్తించుకుంటే మీరు ఎంతైనా సాధించగలరు. ఈ రెండు ఎక్కడనుండి వచ్చాయి? 'అష్టాదశ పురాణేషు వ్యాసస్య వచన ద్వయం, పరోపకారః పుణ్యాయ పాపాయ పరపీడనం'. సర్వ వేదముల సారము ఈ రెండు పదములలోనే ఉంటున్నాయి. సర్వ వేదాంత సారము ఈ రెండు పదములలోనే ఉంటున్నాయి. బైబుల్ సారము ఈ రెండు పదములలోనే ఉంటున్నది. ఖురాన్ సారము ఈ రెండు పదములలోనే ఉన్నది. బైబిలు, ఖురాన్, గ్రంథరాజము, భగవద్గీత అన్నింటియందు సత్యము ఒక్కటే. మతములు వేరువేరుగా భావిస్తున్నారుగాని యిది చాలా పొరపాటు. మతములు వేరు లేవు. మతములే లేవు. మనందరిదీ చేరి ఒక మతమే! అదే మానవ మతము. religion of love, cast of humanity, language of the heart. దీన్ని మీరు పెట్టుకోండి. ఈవిధంగా మీరు జీవించినప్పుడు ఎంతైనా సాదించవచ్చు.

కనుక, మొట్టమొదట సేవలో మీరు ప్రారంభించి 'నేను' అనే స్థానమునుండి 'మనము' అనే స్థానమునకు మీరు చేరండి. అది ఎట్లా చేరేదీ మున్ముందు నేను చెబుతాను. మొట్టమొదట ఈ ప్రాప్తి మీకు చిక్కింది. లోకములో

ఎంతమంది ఉంటున్నారు. కాని, ఆ ప్రాప్తి మీకు మాత్రమే లభించింది. ఈ లభించిన అవకాశమును సద్వినియోగ పరచుకోండి. దానిని మీరు పదిమందికి పంచండి. జగత్తును సేవించండి. మనము ఈ ప్రపంచములో సేవ కోసము పుట్టాముగాని అధికారంకోసం పుట్టలేదు. ఈ అధికారం ఏమిటి? మనం సేవించటం కోసమే పుట్టాము. భగవంతుడు పుట్టించింది సేవకోసమే. ఆ సత్యాన్ని గుర్తించాలి. సర్వీసు అంటే గవర్నమెంటు సర్వీసు, మరే సర్వీసు కాదు. ఆ సర్వీసు మీరేదైనా చేసుకోండి. విశ్వసర్వీసు, మానవసర్వీసే మన సర్వీసు. బీదలను ఆదుకోండి. రోగులకు ఉపకారం చేయండి. శక్తిహీనులకు శక్తినందించండి. ఊరికే సంపాదించి. సంపాదించి మన పొట్టలు నింపుకోటం కాదు. బయటకూడా పొట్టలున్నవారు కోట్లమంది ఉన్నారనే సత్యాన్ని గుర్తించాలి. ఎన్ని బాధలు పడుతుంటారు. అలాంటివారిని మనం ఆదుకోవటానికి కృషిచేయాలి. అప్పుడే మనము తగిన సార్థక జీవితాన్ని పొందినవారమౌతాము. ఆధ్యాత్మికమంటే ఏదో స్పెషల్‌గా ఉండేది కాదు. నిత్యజీవితములో అది మన way of life. మనకు ప్రత్యేకించినది కాదు. మనం డిగ్రీ తీసుకోవాలంటే సబ్జక్ట్ తీసుకోవాలి. కాని, దీనికి ఏ సబ్జక్ట్ లేదు. ఒక్కటే ఒక్కటి ప్రేమయే సబ్జక్ట్. ఈ ప్రేమను మనం పెంచుకుంటే అన్ని సబ్జక్ట్లు లీనమైపోతాయి. కనుక, ప్రేమస్వరూపులైన మీరు ప్రేమను పెంచుకోండి. అప్పుడే అన్నివిధాలా సార్థకమౌతుంది. పిల్లలకు సందేహాలుంటాయి. ఆ సందేహాలకు జవాబులిస్తాను. మీరు ప్రేమను అధికంగా పెంచుకోండి. ఎవరిపైనా ద్వేషముగాని, ఎవరిపైనా అసూయగాని పెట్టుకోకండి. ఆడంబరాలు మీకు పనికిరావు. ఈనాడు మానవులంతా ఆడంబరం, ఆడంబరం. అది మనకు పనికిరాదు. వినయము, భక్తి ఉండాలి. వినయముతో సేవ చేయాలి. అదే నిజమైనది.

(1999 నవంబరు 18వ తేదీ యువకులకు భగవాన్ బాబావారి దివ్యసందేశము)